సామాజిక మాధ్యమాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న ఒడిశాకు చెందిన ఉత్కల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సంగ్రామ్ కేసరి

కామారెడ్డి, ఏప్రిల్ 4 : నేటి సమాజంలో యువత సామాజిక మాధ్యమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఒడిశాకు చెందిన ఉత్కల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సంగ్రామ్ కేసరి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'సామాజిక మాధ్యమాలు యువతపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, టెలిగ్రామ్ వంటివి మంచి వాటికి వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, అధ్యాపకులు శ్రీనివాసరావు, లక్ష్మణాచారి, శారద తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

తుజాల్‌పూర్‌లో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఏపీవో రాజినీ, పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్

బీబీపేట్, ఏప్రిల్ 4 : కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులు చేయించాలని ఏపీవో రాజనీ అన్నారు. బీబీపేట్ మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో చేపట్టిన ఉపాధిహామీ పనులను గురువారం పరిశీలించారు. అనంతరం ఆశ వర్కర్లతో ఉపాధిహామీ కూలీలకు గ్లూకోజ్ ప్యాకెట్లను అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని తదితర అంశాలపై సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 4 : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే ఏఐటీయూసీ లక్ష్యమని ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాములు అన్నారు. పాత బాన్సువాడ ముదిరాజ్ సంఘం భవనంలో గురువారం భవన నిర్మాణ కార్మికులతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేసేది ఏఐటీయూసీ అని అన్నారు. ఏఐటీయూసీ నాయకులు సురేశ్, గంగాధర్, మథీన్, రాము, సాయిబాబా, భాగ్య, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

భిక్కనూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

సీతాయిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు.

■ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

భిక్కనూరు, ఏప్రిల్ 4 : రైతులు దళారులను నమ్మి మోసపో వద్దని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. భిక్కనూ రు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో మల్లికార్జున్, సీఈవో నర్సింహులు, తహసీల్దార్ శివప్రసాద్, డీటీ కిష్టయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చింతామాన్‌పల్లిలో..

దోమకొండ, ఏప్రిల్ 4 : దోమకొండ మండలం చింతామాన్‌పల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో కృష్ణారెడ్డి, కార్యదర్శి రామచంద్రం, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీతాయిపల్లిలో..

గాంధారి, ఏప్రిల్ 4 : గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగరాజు, మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు కుమ్మరి సాయమ్మ, కార్యదర్శి వెంకటలక్ష్మి, సీసీ రాజయ్య, వీవోఏ గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీభగళాముఖి శక్తిపీఠం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 4 : పట్టణంలోని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్వగృహంలో ఎల్లారెడ్డి శ్రీభగళాముఖి సర్వమంగళ సిద్ధ దత్త శక్తి పీఠం క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే పోచారం, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉదయ్, కౌన్సిలర్లు వెంకటేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మాచారెడ్డి, ఏప్రిల్ 4 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో మహ్మద్ ఖాసీంఖాన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహర్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గణేశ్‌నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నౌసీలాల్, అలీఖాన్, బన్సీలాల్, సంజునాయక్, హేమ్లానాయక్, మహేందర్, బాబాఖాన్, మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అవమాన భారంతో యువకుడి ఆత్మహత్య

భార్య, ఆమె కుటుంబీకులపై కేసు నమోదు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 4: అవమాన భారంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడగా అందుకు కారణమైన భార్య, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదైంది. నిజామాబాద్ నాల్గో ఠాణా ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌కు చెందిన రాథోడ్ రమేశ్, నిజామాబాద్‌కు చెందిన భార్గవి పదేండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం కాగా, ప్రస్తుతం రోటరీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రమేశ్‌కు అప్పులు కావడంతో ఆయన భార్యతోపాటు బావమరిది బాలకృష్ణ ఇటీవల తీవ్రంగా అవమానించారు. వారి వేధింపులు భరించలేక రమేశ్ గురువారం తెల్లవారు జామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అన్న రవి ఫిర్యాదు మేరకు భార్య భార్గవితోపాటు ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అగ్నిప్రమాదంలో రూ.లక్షా 50 వేల ఆస్తినష్టం

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 4 : బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇంట్లో గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధితుడు చాకలి నాగయ్య తెలిపాడు. ఈ ప్రమాదంలో 50 వేల నగదు, ఫర్నీచర్, బీరువా, దుస్తులు కాలిపోయాయి. సుమారు రూ.లక్ష 50 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 4 : పట్టణంలోని గౌళీగూడలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి హజారే గంగాబాయి కిషన్‌రావుల జ్ఞాపకార్థం 1,01,116 రూపాయల విరాళాన్ని గురువారం అందజేశారు. గురువారం వారి కుమారులు బస్వంత్, దొండోబా, లక్ష్మణ్, శంకర్, సత్యనారాయణ, రవి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

కొల్లూర్ ఎడ్ల బండ్ల జాతర

కొల్లూర్‌లో ఎడ్ల బండ్లను తింపుతున్న గ్రామ పెద్దలు

బాన్సువాడ, ఏప్రిల్ 4 : మండలంలోని కొల్లూర్ గ్రామం లో ఎడ్ల బండ్ల జాతరను గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. యాసంగిలో పంటలు పుష్కలంగా పండాలని, పిల్లాజల్లా సల్లగుండాలని గ్రామస్తులు ఊరి దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎడ్ల బండ్లను గ్రామ పెద్దలు పరిగె బాపురెడ్డి ప్రారంభించగా అన్ని మందిరాల చుట్టూ ప్రదర్శించారు. అనంతరం కులమతాలకు అతీతంగా జాతరలో పాల్గొన్నారు.

నేడు కుస్తీ పోటీలు

బాన్సువాడ మండలంలోని కొల్లూర్ గ్రామంలో శుక్రవారం కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు పరిగె బాపురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి కుస్తీ పోటీ లు ప్రారంభమవుతాయని, ఆసక్తి ఉన్న మల్లయోధులు పాల్గొనాలని సూచించారు. చివరి కుస్తీ రూ.1,116 నిర్వహించనున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం పైనుంచి పడి ఒకరి మృతి

దోమకొండ, ఏప్రిల్ 4 : మండలంలోని అంచనూర్ గ్రామ శివారులో మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బీబీపేట మండలం ఇస్సానగర్ గ్రామానికి చెందిన అంతం మోహన్ రెడ్డి(55) గురువారం ఉదయం తాను నూతనంగా కొనుగొలు చేసిన స్కూటీకి రిజిస్ట్రేషన్ చేసుకొని వస్తానని కామారెడ్డి వెళ్లాడు. స్కూటికి కొత్త నంబరు టీజీ 17 0489 తీసుకొని కామారెడ్డి నుంచి ఇస్సానగర్ వస్తుండగా మార్గమధ్యలో అంచనూర్ గ్రామ శివారులో పోచమ్మగుడి సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇందిర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

పక్కింటి వారు తిట్టారని మనస్తాపం చెంది మహిళ ఆత్మహత్య

రామారెడ్డి, ఏప్రిల్ 4: పక్కింటి వారు తిట్టారని మనస్తాపం చెంది మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన రామారెడ్డిలో చోటు చేసుకున్నది. ఎస్సై విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డికి చెందిన బిట్ల లక్ష్మి(35)కి డ్రైనేజీపై వేసిన రాయి విషయంలో పక్కింటికి చెందిన అనసూయ మధ్య బుధవారం గొడవ జరిగింది. అనసూయ దూర్భాషలాడడంతో మనస్తాపం చెందిన లక్ష్మి క్రిమి సంహారక మందు తాగి ఇంట్లో పడిపోయింది. కూలి పని చేసి వచ్చిన భర్త రాజు గమనించి వెంటనే కామారెడ్డికి అక్కడి నుంచి ఎల్లారెడ్డికి ఆపై నిజామాబాద్‌కు తరలించాడు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతిచెందిందని ఎస్సై తెలిపారు. భర్త రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనసూయపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

అప్పుల బాధతో ఒకరు..

రామారెడ్డి, ఏప్రిల్ 4: మండలంలోని ఇసన్నపల్లికి చెందిన వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. దొంతుల నరేశ్(53) రెండేండ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. పనిచేసేందుకు ఆరోగ్యం సహకరించడం లేదు. అప్పులు చేసి ముగ్గురు కూతుళ్ల వివాహం చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెందేవాడు. ఈక్రమంలో బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో వెల్లుట్ల ఎంపీటీసీ మృతి

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 4: మండలంలోని వెల్లుట్ల ఎంపీటీసీ సుతారి లక్ష్మి అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆమె కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. బుధవారం సాయంత్రం మృతి చెందగా.. గురువారం స్వగ్రామం వెల్లుట్లలో అంత్యక్రియలను నిర్వహించారు. అంత్యక్రియల్లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

నాగిరెడ్డిపేట వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

విజయ సంకేతం చూపుతున్న ఎంపీటీసీలు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 4: నాగిరెడ్డిపేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దివిటి రాజ్‌దాస్‌పై బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. మొత్తం తొమ్మిది మంది సభ్యులకు గాను ఆరుగురు ఎంపీటీసీలు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో వైస్ ఎంపీపీ పదవిని కోల్పోయారని ఆర్డీవో తెలిపారు.

భిక్కనూరు విండో చైర్మన్ అవిశ్వాసం ఫలితంపై కోర్టు స్టే

భిక్కనూరు, ఏప్రిల్ 4 : బస్వాపూర్ సింగిల్ విండో చైర్మన్‌పై పాలకవర్గం సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కోర్టు స్టే విధించింది. గురువారం సమావేశం నిర్వహించిన అధికారులు ఫలితాన్ని నిలిపివేశారు. కోర్టు స్టే ఎత్తివేసేవరకు తీర్పును వెల్లడించే అవకాశం లేదని, సమావేశం వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేస్తామని డీసీవో శ్రీనివాస్ తెలిపారు.

ఆస్తి కోసం మామ హత్య?

- మరో ఇద్దరితో కలిసి అల్లుడి ఘాతుకం
- కేసు దర్యాప్తు చేస్తున్న నిజాంసాగర్ పోలీసులు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నిజాంసాగర్, ఏప్రిల్ 4: మహ్మద్‌నగర్ మండలంలోని బుర్గుల్ గ్రామానికి చెందిన చాకలి పోశయ్య(56)ను ఆస్తి కోసం సొంత అల్లుడు మరో ఇద్దరితో కలిసి హత్య చేసిన సంఘటన మండలంలో కలకలం రేపింది. కుటుంబీకులు, స్థానికుల కథనం ప్రకారం.. బుర్గుల్ గ్రామానికి చెందిన చాకలి పోశయ్య భార్య లక్ష్మి పదేండ్ల క్రితం మృతిచెందింది. అతడు మహ్మద్‌నగర్‌లో మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడు. కూతురు సుజాత బుర్గుల్‌కు చెందిన నడిమింటి శ్రీకాంత్‌ను ఐదేండ్ల క్రితం వివాహం చేసుకున్నది. బుధవారం రాత్రి పోశయ్య ఓ వివాహ వేడుకలో పాల్గొని బుర్గుల్ నుంచి మహ్మద్‌నగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. కాగా.. గురువారం ఉదయం అతడి వాహనం నిజాంసాగర్ ప్రధాన కాలువ కెనాల్‌పై, మృతదేహం గాలీపూర్ గ్రామ శివారులో కనిపించింది. స్థానికులు గమనించి మృతదేహాన్ని నీటిలో నుంచి తీసి పోలీసులకు సమాచారం అందించారు. బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ, పిట్లం ఎస్సై నీరేశ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంపై గాయాలు, రక్తం ఉండడంతో వివరాలు సేకరించారు. కాగా.. పోశయ్యకు ఉన్న మూడెకరాల ఆస్తి కోసం అల్లుడు శ్రీకాంత్ గ్రామానికి చెందిన మరో ఇద్దరు షేక్ మహబూబ్, నడిమింటి రాములుతో కలిసి హత్య చేసి, ప్రమాదంగా చిత్రీకరిస్తున్నాడని మృతుడి మేనమామ దుర్గయ్య ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుధాకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించామన్నారు.

తున్కిపల్లి తండాలో రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం

బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న నాయకులు

నిజాంసాగర్, ఏప్రిల్ 4: మహ్మద్‌నగర్ మండలంలోని తున్కిపల్లి తండాలో గురువారం నుంచి రేషన్ బియ్యం పంపిణీని ప్రారంభించారు. తండావాసులు ప్రతినెలా మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తున్కిపల్లికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకునేవారు. దూరంభారం అవుతున్నదని విషయాన్ని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి తండాలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటుచేయించారు. దీంతో ఈనెల నుంచి తండాలోనే రేషన్ సరఫరా చేస్తున్నారని, సంతోషంగా ఉన్నదని తండావాసులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లోక్యా నాయక్, గోసీసింగ్, రాంసింగ్, డీలర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటరు ఏర్పాటు

బోరు మోటరును ప్రారంభిస్తున్న మాగి గ్రామస్తులు

నిజాంసాగర్, ఏప్రిల్ 4: మండలంలోని మాగి గ్రామంలో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు బోరును మంజూరు చేయించారు. ఇటీవల డ్రిల్లింగ్ చేయగా పుష్కలంగా నీళ్లు పడ్డాయి. గురువారం మోటరును బిగించి నీటి సరఫరాను ప్రారంభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు శేఖర్, సత్యనారాయణ, పండరి, రాము, సుదర్శన్, బాల్‌రాజ్, సాయిలు, సాయి, సలీం, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా తీరును పరిశీలించిన ఎంపీవో

నీటితొట్టిని పరిశీలిస్తున్న ఎంపీవో బ్రహ్మం

పిట్లం, ఏప్రిల్ 4: మండలంలోని గౌరారం తండాను మండల పంచాయతీ అధికారి బ్రహ్మం గురువారం సందర్శించారు. తండాలో తాగునీటి సరఫరా తీరును పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, తాగునీటి ట్యాంకు, పశువుల నీటి తొట్టిలను పరిశీలించిన ఆయన నీటి ట్యాంకులు, కుళాయిల వద్ద శుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శి వాగ్దేవికి సూచించారు. విలేజ్ నర్సరీలోని మొక్కలను సంరక్షించాలన్నారు.

సైబర్ మోసాలపై ప్రదర్శన

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిజాంసాగర్, ఏప్రిల్ 4: సైబర్ అంబాసిడర్ ప్రోగ్రాంలో భాగంగా మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాటక ప్రదర్శన నిర్వహించారు. సైబర్ మోసాలు ఎలా చేస్తారు..? సైబర్ నేరగాళ్లతో మోసపోయే విధానం గురించి నేరగాళ్లుగా లావణ్య, పోలీసు పాత్రలో అభిరాం బాధితులుగా శైలజ. మానస నటించారు. విద్యార్థులతోపాటు గ్రామస్తులు సైతం సైబర్ నేరాలతో జరిగే మోసాలతో ఏ విధంగా జాగ్రత్త పడాలో తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలచందర్, ఉపాధ్యాయులు శ్రీరాం, నరసయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి

నిజాంసాగర్, ఏప్రిల్ 4: పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎనిమిది మండలాల అధ్యక్షులతో ఆయన జుక్కల్ క్యాంప్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నిక ల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. నూతన అధ్యక్షులను సన్మానించారు. సమావే శంలో మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

12న బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ

నిజాంసాగర్, ఏప్రిల్ 4: జుక్కల్ మండలంలోని లొంగన్ గ్రామంలో ఈనెల 12న విశ్వగురు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బిచ్కుందలోని కాశీవిశ్వనాథ ఆలయంలో బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మఠాధిపతి సోమాయప్ప ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామీజీ అతడికి శాలువా కప్పి సత్కరించారు.

- బిచ్కుంద, ఏప్రిల్ 4

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS

★WANTED TEACHERS to teach all subjects from Nursery to X Std E/M Pri-primary 8,000/- to 12,000/- Primary 10,000/- to 14,000/- Upper Primary 11,000/- to 18,000/- High School 15,000/- to 28,000/- Principal 25,000/- 35,000/- Cont:**Liberty High School,** old NGO Colony, Nizamabad, Cell:7993552268
NTZ-324542

CHANGE OF NAME

★I, **PEASARA SAI GNANESHWAR,** R/o. 1-64, New Sangvi Mamda, Adilabad, Nirmal-504 310, TS. Changed My Name as PICHARI SAI GNANESHWAR.
NT-328962

WANTED

★**Wanted Agents, Associates** Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

CHANGE OF NAME

I, **MARA CHINNA REDDY S/o. MARA NARAYANA,** H.No. 3-106, Kothapally, Mupkal, (D) Nizamabad. Changed my Name as **MARA CHINNAIAH**

CHANGE OF NAME

I, **RANGU CHANDANA W/o. RANGU SHIVA KUMAR GOUD,** H.No. 2-87, Chittapur, (B) Balkonda, (D) Nizamabad. Changed my Name as **RANGU SRILATHA**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే